# పూర్వానుబంధం

తొలి సంధ్యా వెలుగుల్లో చెట్ల మీది నుంచి పక్షులు గుంపులు, గుంపులుగా లేస్తూ, మసక చీకట్లో అరమకుంటూ, నీటిమీద ఎగురుతూ ముంముద్దల్లా నీటి కొంగలు సరసు మీదికి దిగుతున్నాయి దూరంగా.

సంధ్యా వాయువులు మెల్లగా వీస్తున్నాయి.

ఏదో కథ రాసివ్రాసి, అలసి, నిద్రలోకి జారుకున్నాడు అనంత్‌రావ్. వున్నట్టుండి అనంత్‌రావ్ వులిక్కిపడి కేకతో లేచాడు. అటు ఇటు తేరిపార చూశాడు. అతని కేకకు, తల్లి రాఘవమ్మ ఇంట్లో నుండి పరుగెత్తికొచ్చి "ఏమిట్రా నాయన! నిద్రపోయిన వాడివి ఉలిక్కిపడే ఆ కేకలేమిటి?" వాపోతూ అంది.

"అమ్మ! నన్ను మా ఇంటికి పోనివ్వవే... నా భార్యను చూడాలి! నాకిక్కడ ఏమి తోచడం లేదు" అన్నాడు పన్నెండేళ్ళ అనంతరావ్. "అదేమిట్రా? మా ఇల్లంటావు! నా భార్యంటావు... ఒరేయ్... నీకింక పెళ్ళికాలేదురా? కుఱ్ఱ సన్యాసి. ఏవేవో... కథలు రాసివ్రాసి, పెద్దపెద్ద కలలు కంటు న్నావు వెఱ్ఱోడ!" తదేకంగా చూస్తూ నసిగింది.

"రాయటానికి అలవాటుపడ్డవాళ్ళు రాయకుండ ఉండలేరమ్మ. కాని, ఇది కలకాదు. ఇది వాస్తవమైన కల. నాకంటికి ఆ దృశ్యాలు సజీవంగానే కనిపిస్తున్నాయి. పూర్వం రామాయణాన్ని వ్రాసేందుకు శ్రీరాముడే,వాల్మీకికి కలలో చెప్పినట్టు ఆ దేముడే నాకు గత జన్మ గురించి చెప్పాడు. ఇది నమ్మలేని నిజం. నా గత జన్మలో నాకు భార్య ఉంది. ఆమె రూపం ఇంక నా కళ్ళల్లో దోబూమలాడినట్టు స్పష్టంగ కనిపిస్తుంది. ఆ ఇల్లు, ఆ వసారాలు ఆ ఇంటి గుమ్మాలు, స్పష్టంగా అగుపిస్తున్నాయి. నా భార్యను నేనిప్పుడు చూడాలి! ఆ వంధ్యావతి, నా ప్రక్కన వుంటె ఇలా... ప్రపంచాన్ని నా రచనలతో శివతాండవం చెయ్యగలనమ్మ" అన్నాడు పరధ్యానంగా. అతని మాటలకు తల్లి రాఘవమ్మ బెంబేలు పడిపోయింది.

"వరే... అనంతా! ఇదేమిట్రా? ఈ రోజు నువ్వెందుకు ఇలా మాట్లాడుతున్నావు. నీకసలే పెళ్ళి కాలేదురా! నీకేమైనా పిశాచం వంటిదేదైనా ఆవహించిందా" నిట్టూర్పుతో అంది.

"నాకేది ఆవహించలేదమ్మా! నా గత జన్మ వృత్తాంతం నా కలలో వచ్చింది. ఇది ముమ్మాటికి నిజమమ్మా! ఈ విషయం గురించి ఎవరైనా ఏదడిగినా తడుముకోకుండా వివరంగా చెప్పగలను" అన్నాడు.

"ఏమో నాయనా! నాకేదీ పాలు పోవడం లేదు. పుట్టిన నీ పురుడువాడే కాస్త కళ్ళీలు నీపై చల్లివుంటే ఇప్పుడు ఈ అవస్థ నాకుండేది కాదు.

ఇప్పుడేమి అనుకున్నా ఏం ప్రయోజనం? అంతా నా తలరాత! వీలువిక్కినప్పుడల్లా మీనాన్న అంటుండే వాడు. నువ్వు పుట్టినప్పుడు నీ జన్మ నామం గురించి 'నీ బిడ్డ గత జన్మలో గొప్ప పండితుడని, ఈ జన్మలో కూడ పండితుడే అవుతాడని అందుకేనేమో.. ఎప్పుడూ... ఏవేవో... వ్రాస్తుంటావు. ఇది నాకు నిజమనిపించినా... ఏమో... ఇది నిజమని ఎందుకు అనుకోకూడదు? సరే నీ ఇష్టం... తలరాతను ఎవరు తప్పించగలరు?" తమాయించు కుంటూ లోపలకి వెళ్ళిపోయింది.

● ● ● ● ● ●

ఆనాడు ఉగాది. పర్వదినం. అందరూ సంతోషంగా వుండే తరుణంలో అనంత్‌రావ్ ప్రవర్తన తన తల్లిని కలవర పెట్టాయి. తన కొడుకు పరిస్థితిని చూసి, ఏ భూతవైద్యునితోనైనా విచారిద్దామనుకుంది. కాని, ఆర్థిక ఇబ్బంది వల్ల ఎవరికీ చూపించలేక పోయింది.

**ఇండియా విమానం**

"ఒరే రాజూ! ఆ విమానం కూలిపోతోంది! ఓర్నాయనో మన మీదే పడేటట్లుందిరా పద! దూరంగా పారిపోదాం!" కంగారుగా అరిచాడు పొలంలో పనిచేసుకుంటున్న వెంకన్న.

"కంగారు పడకు! అదిప్పుడే పడదులే! తాపీగా మన పని పూర్తి చేసుకునే వెళ్దాం.." అన్నాడు రాజు.

"అంత నిశ్చయంగా ఎలా చెప్పగలవ్?" రెట్టించాడు వెంకన్న.

"ఇండియా విమానాల స్పీడ్ కూడా తెలియదా నీకు?" విసుక్కున్నాడు రాజు.

—శ్రీమతి కాట్రగడ్డ భువన

మతి స్థిమితం లేని అనంత్‌రావ్ తన భార్య ఆచూకి కోసం బయలుదేరాడు. కలలో వచ్చిన తన ఊరు ఆచూకి తెలసుకోటానికి కాస్త అవస్థపడ్డా... ఎట్టకేలకు ఆ ఊరి దరిదాపుల్లోకి చేరగానే అనంత్‌రావ్ ఎగిరి గంతేశాడు. అతని కళ్ళల్లో ఓ వింత కాంతి చేరుకుంది. సంతోషం పట్టలేక, తెలిసిన స్థలాలు విశేషాలు చెప్పసాగాడు.

అనంత రామచంద్రయ్య

ఊరికి దూరంగ మట్టూ ఎత్తైన వృక్షాలు, వుందా! లేదా! అనిపించేటట్టుగా ఆ వృక్షాల మధ్య ఓ కుటీరం. అది నది ఒడ్డున ప్రకృతి ఒడిలో అందంగా విస్తరించి ఉంది. అక్కడ ఇప్పుడు దాదాపు యాభై ఇండ్లున్న బస్తీ వుంది. ఊరి బయట పెద్ద మర్రి చెట్టు. ఆ చెట్టు క్రింద చిన్న నీటి కాలువ వరి పొలాలు ఉన్నాయి.

"నేను మా పొలానికి వచ్చినప్పుడు ఈ పిల్ల కాలువలోనే స్నానం చేసేవాడినని, అక్కడి ఇసుకలో ప్రొద్దుమూకే వరకు వుండేవాడినని' అంటూ చెప్పసాగాడు. ఈ విషయం ఊరంతా పాక్కింది. జనం ప్రోగయ్యారు. వారంతా అనంత్‌రావ్ మాటలను ఆసక్తితో వినసాగారు. కొన్నాళ్ళకు చుట్టుపక్కల గ్రామాల నుండి జనం రాసాగారు. వారిలో అరవై సంవత్సరాల వృద్ధుడైన గ్రామాధికారి కూడా వచ్చాడు. ఆతడు తర్కశాస్త్రవేత్త. ధర్మశాస్త్రాలు ఎరింగినవాడు. దైవచింతన కలవాడు. ఆతన్ని చూడగానే చిరునవ్వుతో వెళ్ళి "అప్పాజి!" అని చిరునవ్వుతో పలుకరించాడు అనంత్‌రావ్. అతని పేరు అప్పాజీనే! ఆ పిలుపుకు ఆతడు విస్తుబొయ్యాడు.

అప్పాజి! నేను మీ శిష్యుడ్ని. మీ సన్నిధిలో పాండిత్యాన్ని క్షుణ్ణంగా నేర్చుకున్న వాణ్ణి. నా పేరు ఖండేరావు. మీ ఇల్లు ఎక్కడుందో... నేనెక్కడ కూర్చుని చదువుకున్నానో... చెప్పమంటారా?" అంటూ అతని చెయ్యి పట్టుకొని ఒక గుడి ముందు ఆగిపొయ్యాడు. కొద్దిసేపు పరీక్షగా చూసిన తరువాత నిర్భయంగా ఆ గుడి తలుపులను తెరచి

లోపలికెళ్ళి, తాను చదువుకునే చోటు చూపిస్తూ, అందరినీ ఆశ్చర్యపరిచాడు. మళ్ళీ తన పూర్వజన్మ ఇంటిలోకి వెళ్ళి, ఇది నా పూర్వ జన్మ ఇల్లు అని, నే పడుకునే స్థలం ఇదేనని చెప్పాడు. ఆ ఇంటి యజమానియైన కిషన్‌లాల్‌ను చూసిన క్షణంలోనే గుర్తించి, తన పూర్వ జన్మ తండ్రి అతనేనని చెప్పాడు. ''నాపేరు ఇందేరావు. నా భార్యపేరు ఇందూబాయి. మా పెళ్ళి జరిగిన రాత్రికే నాకు విద్యుత్ షాక్ తగిలింది. అంతే... నేనేమై పొయ్యానో నాకు తెలియదు. నేను చనిపోయి మళ్ళీ జన్మనెత్తాను. నాకిప్పుడిప్పుడే గత జన్మ గురించి జ్ఞాపకమొచ్చింది. ముందు నా భార్య ఇందుబాయ్‌ని చూడాలి! ఆమె కనిపించదేమి?'' అని ప్రశ్నించాడు.

ఆ మాటలు విన్న కిషన్‌లాన్ జారగిల బడ్డాడు.

ఇది నిజమని ఓ వంక ఆశ్చర్యపోవడమేగాక ఆనందించసాగాడు. ఆయనతోపాటు ఆ గ్రామాధికారైన అప్పాజి కూడ నిర్లిప్తంగా లోలోనే ఆనందిస్తున్నాడు. ఇది ముమ్మాటికి పునర్జన్మ వృత్తాంతమే అని చివరకు నిర్ధారించారు.

● ● ● ●

దాదాపు ముప్పైయేళ్ళ క్రితం కిషన్‌లాల్‌కు ఒకే కొడుకు పేరు ఇందేరావు, వీరు ఓ బీద బ్రాహ్మణ కుటుంబీకులు.

'ఇందేరావుకు అన్ని భాషలు నేర్పించావని, ఇరవై అయిదవ యేటలో ఇందూబాయ్ అనే కన్యామణితో వివాహం జరిపించావని, ఆ శోభన రాత్రే శోభనం తరువాత విద్యుత్ షాక్‌గురై, మరణించాడని, అతడు చనిపోయిన తరువాత విధవరాలైన ఇందూబాయ్‌ని వారి తల్లిదండ్రుల అనుమతితోనే, మరో వరుడి కిచ్చి పెండ్లిచేశారని' వారి చిరునామాను కూడ విశదీకరించి చెప్పాడు కిషన్‌లాల్.

తన గత గ్రామాన్ని, తన గత ఇంటిని, తన గత తండ్రిని చూసి అనంత్‌రావ్ సంతృప్తి చెందలేదు. తన భార్య ఇందుబాయ్‌ని చూడాలని తాపత్రయపడ్డాడు. అదే రోజు కిషన్‌లాల్ అనంత్‌రావ్‌ని మరోగ్రామ గృహస్తురాలైన ఇందూబాయ్ దగ్గరకి తీసుకెళ్ళాడు.

రాత్రి తొమ్మిది గంటలు అయింది.

''ఎవరదీ...?''

''నేనమ్మా!... మీ మామను'' అన్నాడు కిషన్‌లాల్.

ఎవరిదో మగగొంతు, త్రుళ్ళిపడి, చదువుతున్న నవలా పుస్తకం దిండుపై పెట్టి చీర సవరించుకుని వెళ్ళి తలుపు తీసింది ఇందూబాయ్.

ఎదురుగా వున్న కిషన్‌లాల్ మామయ్యను చూసి, ఆశ్చర్యపోయింది.

అతను ఇక్కడికి ఎందుకొచ్చాడో...అర్థం కాని ఆమె, యాంత్రికంగా నమస్కరించి పెదవుల మీదికి చిరునవ్వును తెచ్చుకుంటూ నిలబడ్డ ఆ అబ్బాయిని చూస్తూ ''ఎవరీ అబ్బాయి?'' విస్తుపోయింది. ఆమెను అప్రయత్నంగా చూశాడు.

కలలో వచ్చిన ఈమెనే... నా భార్య. అవేకళ్ళు. అదే వర్చస్సు, ఆ చూపులును ఆ చిరునవ్వును చూస్తూ ఆశ్చర్యపోయాడు. వారి ఇద్దరి చూపుల మధ్య నిశ్శబ్దం కొంత సేపు రాజ్యమేలింది. ఇద్దరూ ఏదో ఆలోచిస్తున్నారు. ఏదో... చెప్పాలనుకుంటున్నారు. చెప్పలేక పోతున్నారు. ఆ చూపుల్లో ఏ భావముందో సరిగ్గా తెలియటం లేదు. ఇద్దరూ గతాన్ని నెమరువేసుకుంటున్నారు. ముమ్మాటికి ఈమెనే నా భార్య అని నిర్ధారణకొచ్చాడు.

చక్కని పాదవు, కోటేరులాంటి ముక్కు, పొడవైన జడ, ఎత్తైన గుండెలు, కావ్యనాయికలా వుంటుందని, ఎత్తైన గుండెల క్రింద లోతైన మనసు వుంటుందని, ఆ మనసుకి కలలున్నాయని, జీవితం అంటే ఇష్టం వుందని, ఆమె కళ్ళు వాల్చినప్పుడల్లా, పువ్వు మీద వాలిన తుమ్మెద జ్ఞాపకం వస్తుందని ఎవరైనా ఒప్పుకుంటారు. ఆమెను చూడగానే ఆమెను పోల్చుకొని ''ఇందూబాయ్'' చేతులు చాచి అన్నాడు అనంత్‌రావ్.

అతనివైపు సూటిగా చూసిందామె. ఆ ఎక్స్‌రే చూపులను చూసి

''ఇతను ఎవరు మామయ్యా?'' అంది.

''ఇతడు పూర్వ జన్మలో నా కుమారుడు. నీ భర్త ఇందేరావు. చనిపోయిన తరువాత మళ్ళీ జన్మనెత్తాడు.''

''ఏమిటి? నా భర్త మళ్ళీ పుట్టాడా? ఏంటి మామయ్యా! నువ్వనేది? నువ్వేమైన కలగన్నావా? ఏమిటి? ఇతడే నా భర్త అవటమేమిటి?'' ఆ నవ్వు వెన్నెల కురిసినంత ఆహ్లాదంగా, మల్లెలు జల్లినంత చక్కగా, ముత్యాలు రాలినంత అందంగా వుంది.

''నీ భర్త చనిపోయిన తరువాత మళ్ళీ



జన్మనెత్తాడమ్మా! మీ పెళ్ళి ఫోటోల ఆల్బం వున్న చోటును చూపించి ఫలానా వారని, సునాయాసంగా ఉన్నది ఉన్నట్టే చెప్పాడు. ఊరంతా నమ్మారు. నా భార్య ఏదంటూ నన్ను నిలదీశాడు. ఏమి పాలుపోలేక ఇక్కడికి తీసుకొచ్చాను. ముమ్మాటికి ఇతడు నీ భర్తేనమ్మా! ఈ వివాదానికి పరిష్కార మార్గం చూపిస్తావని ఆశతో వచ్చాను'' నిర్లిప్తంగా అన్నాడు.

కిషన్‌లాల్ మాటలకు ఆనందపడ్డాలా? బాధపడ్డాలా? అర్థం కాలేదు ఆమెకు. స్వచ్ఛమైన ఈ సంసారంలో ఆనందమయమైన భర్తతో కాపురం చేస్తున్న నాకు ఇదేమి పరీక్ష? చనిపోయిన భర్త మళ్లీ పుట్టడమేమిటి? అని సందిగ్ధస్థితిలోపడి, అతని వంక తదేకంగా చూసింది. ఆ చూపులోని భావాన్ని గ్రహించాడు అనంత్‌రావ్. ఆమె దగ్గర కెళ్ళి చెవులో గతాన్ని గుర్తు చేశాడు.

''నిన్ను పెట్టుకున్న మొట్టమొదటి ముద్దు నాకిప్పటికి గుర్తుంది. ఆ ముద్దులోని పరవశత్వం నన్ను ఇప్పటికి విచలితుని చేస్తుంది. నిన్ను నెమ్మదిగా ఆక్రమించుకోసాగాను. కాసేపయాక ''ఇక నే భరించలేనని'' నీ మీద వున్న నన్ను బలవంతాన క్రిందికి త్రోసేశావు. న్యూడ్‌గా ట్యూబ్ లైట్ వెలుతురులో నన్ను చూసి కెవ్వున కేకవేశావు. అది గమనించి సర్దుకొని లైట్ ఆర్పబోయాను. అంతే... నువ్వు, నేను ఏమయ్యామో... నాకు తెలియదు'' అన్నాడు. నిండుగా, ఆ మాటలతో ఆమెకు గతజ్ఞాపకాలు రాసాగాయి. సాక్ష్యాధారాలు ఉన్నా... ఎలా నమ్మాలి? ఇద్దరి భర్తలతో ఎలా కాపురం? అని వాపోయింది.

''బాబు! నీ మాటల్లో నిజముంది. ప్రేమించడం బాగానే ఉంది. కాని నన్ను ప్రియురాలిగా చూడటం ఏ మాత్రం బాగలేదు. ఈపాటికి నా కొడుకు బ్రతికి వుంటే నీ అంత అయివుండేవాడు. అది నువ్వు కోరుకునేటంత వయసుకాదు. దయవుంచి ఇక్కడి నుండి వెళ్ళిపొండి'' అంది దీనంగా. ఆ మాటలకు అతని కళ్ళలో పల్చగా నీళ్ళు చిమ్మాయి. ఆ నీరసంలోను అతను చిన్నగా నవ్వాడు. ఆ నవ్వుల్లో ఎంతో ఆవేదన మిళితమై వుంది. ''నా బాహ్యరూపాన్ని మాత్రమే నువ్వు చూడగలుగుతున్నావు. నా గుండెల్లో చెలరేగుతున్న బడబాగ్నుల్ని కొంచమైన నువ్వు చూడగలిగితే నువ్వు ఇలా మాట్లాడలేవు. ఈ రోజు నిన్ను చూడగానే, ఎంతో మురిసిపొయ్యాను. నా మాట ఆలకిస్తావనుకున్నాను. కాని, నన్ను వెళ్ళిపొమ్మంటున్నావు. నేను ఎంతో పరితపిస్తున్నాను. అర్థం చేసుకోక అపార్థం చేసుకుంటున్నావు. ఏది ఏమైన నిన్ను మాత్రం వీడను. మనది జన్మ జన్మల వీడని బంధం. నువ్వులేనిదే నేను లేను. నువ్వు నేను లేనిదే జగమే లేదు'' అన్నాడు.

ఆమె కళ్ళు కొద్దిసేపట్లో వర్షం కురియబోతున్న మేఘాల్లా ఉన్నాయి.

''మైనర్‌బాబు! గత జన్మలో నువ్వు నా భర్తవై ఉండవచ్చు. నేనమ్ముతాను. ఈ సంసారిక వ్యవహారంలో మనని ఎవరు నమ్ముతారు? పైగా పసివానితో ఈ బంధమేమిటి? అనే వాళ్ళున్నారు. గత జన్మ గురించి ఆలోచించకు. ఈ జన్మ గురించి ఆలోచించు. నువ్వు చిన్నవాడివి. నీకు నాకు పొంతన కుదరదు. వెళ్ళిపో'' అంది ఆమె అనునయంగా.

ఆ మాటకు ఖంగుతిన్న వాడిలా ఉదాత్తంగా ఆమెను చూసి.

''ఇందుబాయ్...?'' అన్నాడు పాలికేకతో

''నేను ఆ ఇందుబాయిని కాను. నా పేరు రామేశ్వరి'' అంది నిట్టూర్పుతో.


''పేరు మార్చుకున్నావ్... అవునా!'' ప్రశ్నార్థకంగా అన్నాడు.

''అవును బాబు! పెళ్ళిల్లో పేరు బలం కోసం పేరు మార్చబడ్డాయి'' అన్నాడు కిషన్‌లాల్.

''అయ్యా! నన్ను అల్లరి చెయ్యడం నీకేమైనా బాగుందా? నీ వయసెక్కడ? నా వయసెక్కడ? చెప్పు'' అంది.

చివ్వున తలెత్తాడు అనంత్‌రావ్.

ప్రేమకు వయసుతో సంబంధమేమిటి? భార్య భర్త కంటే వయసులో పెద్ద అయితే తప్పేమిటి?'' అన్నాడు సూటిగా.



మహిళా క్లబ్

డాక్టర్:— ఏమయ్యా నీకు వినేశక్తి రానురాను క్షీణించి పోతోంది. నీవు ఏదైనా కార్ఖానాలో పనిచేస్తావా!

పేషెంట్:— లేదండీ. నేను మహిళా క్లబ్‌లో అటెండర్ని సార్!

—అన్నవరం జయచంద్ర

అతని వంక వింతగా చూసింది ఆమె. అంటే అతను అనాలోచితంగా అనడంలేదని చాలా లోతుగా ఆలోచించే వచ్చాడని, ఆమెకు అర్థమైపోయింది. అయినా ఆమె తమాయించుకుంటూ .

''బాబు! నా భర్త చనిపోయిన తరువాత పదకొండు సంవత్సరాలు వైధవతనంతో బాధపడుతు ఎవరి బాంధవ్యాలు పెట్టుకోక జీవచ్ఛంలా బ్రతుకు వెళ్ళబుచ్చుతున్న తరుణంలో, ఆరిపోయే ఈ జీవితానికి ఇప్పుడిప్పుడే పునర్జన్మలా వెలుగు దొరికిందని, సంతృప్తి చెందే సమయాన ఇదేంటి దారుణం? ఇది తప్పు బాబు! ఈ సమాజం ఒప్పుకోదు'' అంది.

''ఈ సమాజంతో మనకేం పని?''

'ఈ సమాజంలో బ్రతుకున్నాంకాబట్టి'

''అంటే నువ్వు సమాజం కోసమే బ్రతుకుతున్నావా?''

''అవును''

''అయితే సమాజం ఒప్పుకోని పని ఏదీ చెయ్యవా?''

''ఆమె అరనిముషం పాటు ఆలోచించింది.

''ఈ సమాజం ఒప్పుకోని, హర్షించని ఏ పని నేను చెయ్యను'' అంది.

అంతలో రామేశ్వరి భర్త శివప్రసాద్ తడుముకోకుండా నేరుగా ఇంట్లోకొచ్చాడు.

''ఊరి నుండి ఇప్పుడే వస్తున్నారా?'' నింపాదిగా అడిగింది. కాని, అనూహ్యంగా వచ్చిన తన భర్తని చూసి, గతుక్కుమంది. నేనెప్పుడో ఊరినుండి వచ్చాను. మీ కథంతా విన్నాను. సారీబాబు! నా పేరు శివప్రసాద్. మీ వింత చరిత్రను వింటుంటే నాకెంతో ఆనందంగా వుంది. తర్వాత మాట్లాడుకోవచ్చురండి అంటూ ఇద్దరిని లోపలికి తీసుకెళ్ళాడు.

''మీరు అన్నలాంటివారు. నా మాటల్లో ఎంత వాస్తవముందో.. తెలుసుకున్నారు. చాల థాంక్స్'' అన్నాడు అనంతరావ్.

రామేశ్వరి మనసులో మాత్రం —

''ఆ పోలికే... ముఖవర్చస్సు కూడా అదే, ఆ మాటా మంతి ఒక్కటే... అతడే ఇతడనటానికి ఎన్నో ఆధారాలున్నాయి' అనుకుంది. కాని పన్నెండేళ్ళ అబ్బాయికి భార్యగా అంగీకరించడం రామేశ్వరికి ఒక సమస్య అయిపడింది.

కాని అనంతరావ్, శివప్రసాద్‌లు ఎంతగా నచ్చ చెప్పినా తిరిగి అతన్ని పెళ్ళి చేసుకునేందుకు అంగీకరించలేదామె! ●